ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 17 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 37
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## అభివృద్ధికి ఆటంకాలుగా పనికిరాని చట్టాలు

కనిష్ట ప్రభుత్వం.. గరిష్ట పాలన విధానమే ఉత్తమం
సాంకేతిక వస్త్ర రంగంపై దృష్టి సారించండి
ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యాపారాలు చేయడం ప్రభుత్వ పని కాదని చెబుతున్న మోదీ.. దేశంలో

మిగతా 2 లో..



## జీసీసీలకు హబ్ గా హైదరాబాద్

యువతకు అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవ
మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)లో తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అనుకూలమైన వాతావరణం ఉండటంతో హైదరాబాద్ జీసీసీలకు హబ్ గా మారుతోందన్నారు. ప్రస్తుతం నగరంలో

మిగతా 2 లో..



హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్లు కొత్త రూపురేఖలు సంతరించుకోబోతున్నాయి. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భూగర్భ కారిడార్ నిర్మాణానికి హైదరాబాద్ మెట్రో ప్లాన్ చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో హైదరాబాద్ మెట్రో సారథ్యంలో సాంకేతిక నిపుణులు, అధికారులు కొత్త మెట్రో మార్గాలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించారు. 23 కిలోమీటర్ల ప్యారడైజ్- మేడ్చల్ కారిడార్, 22కిలో మీటర్ల జేబీఎస్- శామీర్‌పేట్ ప్రతిపాదిత కారిడార్ అలైన్‌మెంట్లకు సంబంధించిన కసరత్తు పూర్తి చేశారు. జేబీఎస్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట్ మెట్రో కారిడార్ లకు డీపీఆర్ ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

### మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్ పనులు

# వేగవంతం

## మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్లు కొత్త రూపురేఖలు

- భూగర్భ కారిడార్ నిర్మాణానికి మెట్రో ప్లాన్
- మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ
- ఫ్యూచర్ సిటీ మార్గం డీపీఆర్‌లు సిద్ధం
- ఈ నెలాఖరులోగా సర్వే పనులు పూర్తి

డీపీఆర్ ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని మెట్రో అధికారులు గుర్తించారు. ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్). ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్ లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు మెట్రో అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న

మిగతా 2 లో..

# ఇక వచ్చేది బీజేపీనే..

- బీజేపీకి సానుకూల ఫలితాలు
- ఏడాదికే కాంగ్రెస్ పై అసంతృప్తి
- తెలంగాణకు రూ. 10 లక్షల కోట్లు ఖర్చు
- మూడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ బీజేపీ పోటీ
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి




బీఆర్ఎస్ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు పదేళ్ల తర్వాత వ్యతిరేకత వచ్చిందని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే వ్యతిరేకత ఏర్పడిందన్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి. మోదీ ప్రభుత్వ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక తెలంగాణలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియా ప్రతినిధులముందు వివరించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. ఇందులో భాగంగా రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల అభివృద్ధి కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్లతో మరిన్ని నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అలాగే, వరంగల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి, రామప్ప

మిగతా 2 లో..

# ఏసీ గదులు వీడడం లేదు

- అధికారులు క్షేత్రస్థాయిలో తిరగట్లేదు
- నిబద్ధతతో పని చేస్తేనే పథకాలు విజయవంతం
- అధికారుల పనితీరుపై సీఎం రేవంత్ ఆగ్రహం



అధికారులు ఎంత నిబద్ధతతో పని చేస్తే ప్రభుత్వం చేపట్టిన పథకాలు అంత విజయవంతం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రచించిన 'లైఫ్ ఆఫ్ ఏ కర్మ యోగి- మెమైర్ ఆఫ్ ఏ సివిల్ సర్వెంట్' పుస్తకావిష్కరణ కార్యక్రమం నేడు హైదరాబాద్ లోని బేగంపేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు క్షేత్రస్థాయిలో ఎంత తిరిగితే అంత మంచిదన్నారు. కానీ ప్రస్తుతం విధుల్లో ఉన్న అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లేందుకు సుముఖంగా లేరని, ఏసీ గదుల వీడేందుకు ఇష్టపడడం లేదని చెప్పుకొచ్చారు. "నిబద్ధత కలిగినటువంటి అధికారులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాలకులు ఎన్ని పాలసీలు చేపట్టినా.. అమలు చేసేది మాత్రం అధికారులే. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన అధికారులను ప్రజలూ

మిగతా 2 లో..

## కులము, మతము జాతి లేని రాహుల్ గాంధీ

బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
కులం, మతం మీద చర్చ దురదృష్టకరం
మహారాష్ట్ర తరహాలో రాష్ట్రంలోనూ చట్టం రావాలి

రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కులంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీ కులము, మతము జాతి లేనివారంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ.. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారన్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కామెంట్లకు సంజయ్ కౌంటర్ ఇస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కులం, మతం మీద చర్చ జరుగుతుండటం దురదృష్టకరమన్నారు.

మిగతా 2 లో..

## భారత్ ఎన్నికల్లో అమెరికా జోక్యం

ఓటర్ల సంఖ్యను పెంచేందుకు నిధులు
21 మిలియన్ డాలర్లు కేటాయించారు
డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియెన్సీ వెల్లడి
భారత్‌కు దోజ్ సాయాన్ని నిలిపివేసిన అమెరికా

భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఓటు ఆవశ్యకతను ప్రజలకు తెలియచెప్పేందుకు అనేక రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. మహిళల కోసం ప్రత్యేక పోలింగ్ బూత్‌లు, దివ్యాంగుల కోసం తగిన ఏర్పాట్లు ఇలా అనేక రకాలుగా భారత ప్రభుత్వం భారీగానే ఖర్చు

మిగతా 2 లో..

# అప్పులు చేసినా ప్రజల కష్టాలు తీర్చాం

## తెలంగాణ దశ దిశను మార్చాం

- తెలంగాణకు తరగని ఆస్తులు సృష్టించాం
- పదేళ్ల పాలన తర్వాత కూడా తెలంగాణ మిగులు రాష్ట్రమే
- ప్రతి బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం
- దేశ చరిత్రలోనే అత్యధికంగా అప్పులు చేసిన బీజేపీ ప్రభుత్వం
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన తర్వాత కూడా తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రమేనని స్పష్టం చేశారు. మేం చేసిన అప్పులతో తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చాం... తెలంగాణ దశ దిశను మార్చాం... తెలంగాణకు తరగని ఆస్తులు సృష్టించాం అని వెల్లడించారు. దేశ చరిత్రలోనే అత్యధికంగా అప్పులు చేసిన మీరా మాపై అభాండాలు మోపేది? మీ అప్పులన్నీ కార్పొరేట్ శక్తుల రుణాల మాఫీ కోసమే అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్నారు... బీజేపీని తెలంగాణ ప్రజలు క్షమించరు అని స్పష్టం చేశారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం పదేళ్లలో తీసుకువచ్చిన రూ.125 లక్షల కోట్ల అప్పుతో ఏం చేశారో చెప్పాలని కేటీఆర్ నిలదీశారు. 14 మంది ప్రధానులు 65 ఏళ్లలో రూ.56 లక్షల కోట్లతో అప్పులు చేస్తే... పదేళ్లలోనే బీజేపీ ప్రభుత్వం రూ.125 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఆరోపించారు. అప్పులపై మాట్లాడే హక్కు బీజేపీ ప్రభుత్వానికి లేదని తన లేఖలో పేర్కొన్నారు.

మిగతా 2 లో..

# రద్దీ కారణంగానే తొక్కిసలాట

భారీ సంఖ్యలో ప్లాట్‌ఫాం మీదకు ప్రయాణికులు
నియంత్రించే పరిస్థితి కూడా లేని పరిస్థితి

ఢిల్లీ రైల్వేస్టేషన్ ఘటనలో ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడి

## ఘటనలో 18కి చేరిన మృతుల సంఖ్య




న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట జరిగిన ఘటనలో 18 మంది మృతిచెందారు. మరో 25, 30 మంది గాయపడ్డారు. చనిపోయిన వారిలో 14 మంది మహిళలు ఉన్నారని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఆదివారం కావడంతో మహా కుంభమేళాకు వెళ్లేందుకే భారీ సంఖ్యలో భక్తులు శనివారం రాత్రి

మిగతా 2 లో..

## రికార్డు బ్రేక్ వసూళ్లు రాబట్టిన 'ఛావా'

ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథపై తెరకెక్కిన చారిత్రక చిత్రం 'ఛావా'. ఫస్ట్ లుక్, ట్రైలర్ తో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అంతేకాదు ఈ చిత్రాన్ని బాలీవుడ్ లో స్టార్ పవర్ అంతగా లేని విక్కీ కౌశల్ నటించాడు. అతని గత చిత్రాలు ఏవి మొదటి రోజు డబుల్ డిజిట్ దాటిన సందర్భాలు లేవు. కానీ చారిత్రక యోధుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ స్టోరీ కావడంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. అది మొదటి రోజు వసూళ్ల రూపంలో కనిపించింది. మొత్తంగా మొదటి రోజు ఈ సినిమా అన్ని రికార్డులను బ్రేక్ చేస్తూ.. రూ. 30 కోట్లకు పైగా నెట్ వసూళ్లను హిందీ వెర్షన్ లో రాబట్టాయి. తాజాగా ఈ సినిమా రెండో రోజు కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టింది.ఫస్ట్ డే కంటే రెండో రోజు ఎక్కువ వసూళ్లను రాబట్టింది హిందీ వెర్షన్ లో మన దేశంలో. మొదటి రోజు.. రూ. 33.10 కోట్ల నెట్ వసూళ్లను రాబట్టింది. రెండో రోజు శనివారం 'ఛావా' మూవీ రూ. 39.30 కోట్ల నెట్ వసూళ్లతో దుమ్ము దులిపింది. మొత్తంగా రెండు రోజుల్లో ఈ సినిమా రూ. 72.40 కోట్ల నెట్ వసూళ్లతో దూసుకుపోతుంది. మూడో రోజు ఆదివారం ఈ సినిమాకు కలిసొచ్చే అవకాశాలున్నాయి. మొత్తంగా ఈ రోజు ఈ సినిమా దాదాపు రూ. 45 కోట్ల నెట్ వసూళ్ల నుంచి రూ. 50 కోట్ల నెట్ వసూళ్లను హిందీలో రాబట్టే అవకాశాలున్నాయి. మొత్తంగా ఫస్ట్ వీకెండ్ లో రూ. 110 కోట్లకు పైగా నెట్ వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది. ఈ సినిమాను కేవలం హిందీలోనే విడుదల చేశారు. మిగతా రీజనల్ లాంగ్వేజ్ అయిన తెలుగు, తమిళం,కన్నడ, మలయాళంలో రిలీజ్ చేస్తే మంచి వసూళ్లే దక్కేవి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో హిందీ అంతగా రానీ విజయవాడ, మచిలీ పట్నం వంటి నగరాల్లో ఈ సినిమాకు మంచి బుకింగ్స్ ఉన్నాయి. ఇక వైజాగ్, హైదరాబాద్ వంటి కాస్మోపాలిటిన్ సిటీస్ లో నార్త్ ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇక ఈ సినిమా ఓవర్సీస్ కలెక్షన్స్ కలిపితే.. దాదాపు రూ. 150 కోట్ల గ్రాస్ వసూళ్లను క్రాస్ చేసేసింది. మొత్తంగా 'ఛావా' మూవీ బాక్సాఫీస్ దగ్గర చావా చితకొట్టేస్తోంది.




## హైదరాబాద్ లో విశ్వంభర ఇంట్రో సాంగ్ షూటింగ్

మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ సోషియో-ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సినిమా టీజర్ విడుదలైన తర్వాత హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి, ఈ సినిమా కోసం రూపొందించిన మెస్మరైజింగ్ వరల్డ్ కోసం ఓ అవగాహన కల్పించింది. ప్రతిష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ సినిమా గ్రేట్ విజువల్ వండర్ గా రూపొందుతోంది.

సినిమా ప్రొడక్షన్ పూర్తి కావస్తోంది, తాజా షెడ్యూల్ లో చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్ హైదరాబాద్ లోని శంకర్ పల్లిలో ఒక అద్భుతమైన సెట్ లో చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్ ఓ మ్యాసీవ్ సెట్ ని రూపొందించారు. ఎంఎం కీరవాణి ఈ పాట కోసం పవర్ ఫుల్ మాస్ అంథమ్ కంపోజ్ చేయగా, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం రాశారు. ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ శోభి మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ని పర్యవేక్షిస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి విడుదలైన ఇమేజ్ చిరంజీవిని కూల్ అండ్ స్టైలిష్ గా, షేడ్స్‌తో కారు దిగి షార్ప్ లుక్స్ తో ప్రజెంట్ చేస్తోంది.బ్లాక్‌బస్టర్ బింబిసారతో అద్భుతమైన అరంగేట్రం చేసిన దర్శకుడు వశిష్ట 'విశ్వంభర' కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఇది తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా భావిస్తాన్నారు. తన అభిమాన హీరో చిరంజీవితో కలిసి ఒక అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించారు, ఇది ఒక విజువల్ వండర్ అని హామీ ఇస్తోంది. అగ్రశ్రేణి VFX, హై-ఆక్టేన్ యాక్షన్, ఎమోషన్స్ ఆకట్టుకునే డ్రామాను బ్లెండ్ చేస్తోంది. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు, కునాల్ కపూర్ ఒక ముఖ్యమైన పాత్రను పోషించారు. సినిమాటోగ్రాఫర్ చోటా కె. నాయుడు అద్భుతమైన విజువల్స్ అందిస్తుండగా, లెజెండరీ ఎంఎం కీరవాణి ఈ ప్రాజెక్ట్‌కు సంగీతం సమకూరుస్తున్నారు.



## మార్చి 7న సోనీ లివ్‌లోకి రాబోతోన్న రీసెంట్ బ్లాక్ బస్టర్ 'రేఖా చిత్రం'



మలయాళ క్రైమ్, థ్రిల్లర్, మిస్టరీ చిత్రాలు ఎంత ఉత్కంఠగా సాగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రస్తుతం ఇలాంటి ఓ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'రేఖా చిత్రం' సోనీ లివ్‌లో రాబోతోంది. ఈ చిత్రానికి జోఫిన్ టి. చాకో దర్శకత్వం వహించారు. కావ్య ఫిల్మ్ కంపెనీపై వేణు కున్నప్పిల్లి నిర్మించిన ఈ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వచ్చింది. మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 75 కోట్ల వసూళ్లను సాధించి రికార్డులు నెలకొల్పింది. మలక్కప్పర ప్రాంతంలో జరిగే ఘటనలు, పోలీసు ఇన్‌స్పెక్టర్ వివేక్‌ను కలవరపరిచే ఆత్మహత్య కేసు చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అయితే ఆ కేసుని ఎంతకీ ఛేదించలేకపోతాడు. ఎటు వెళ్లినా కేసు ఓ కొలిక్కి రాదు. చివరకు ఈ కేసు.. మరో కేసుకి లీడ్ ఇస్తుంది. సినిమా షూటింగ్, అందులో మిస్ అయిన ఓ వ్యక్తి.. పాతిపెట్టిన శవం దొరకడం వంటి ఘటనలతో ట్విస్టుల మీద ట్విస్టులు వస్తుంటాయి. గ్రిప్పింగ్ కథనం, ఊహించని మలుపులతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రం సోనీ లివ్‌లోకి మార్చి 7న రాబోతోంది. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీ మాట్లాడుతూ..'వివేక్ పాత్రకు జీవం పోయడం, ఆ కారెక్టర్‌కు న్యాయం చేయడం నాకు ఓ పెద్ద సవాలుగా అనిపించింది. ఇలాంటి పాత్రలు పోషించడం అంత సులభం కాదు. ప్రేక్షకుల అంచనాలు, ఊహకు అందకుండా ఈ చిత్రం సాగుతుంది. వాస్తవానికి, ఊహకు మధ్య ఆడియెన్స్ నిజాన్ని కనిపెట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. థియేటర్లలో మా సినిమాకు అద్భుతమైన స్పందన లభించింది. మార్చి 7న సోనీ లివ్‌లోకి మా చిత్రం రాబోతోంది. ఓటీటీ ఆడియెన్స్‌ని కూడా మా సినిమా మెప్పిస్తుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. ఆసిఫ్ అలీ, అనశ్వర రాజన్, మనోజ్ కె. జయన్, సిద్దిక్, జగదీష్, సాయికుమార్ మరియు హరిశ్రీ అశోకన్‌లతో సహా పవర్‌హౌస్ సమిష్టి తారాగణం ఉన్న ఈ చిత్రానికి సంగీతం ముజీబ్ మజీద్ అందించారు.

## ఘనంగా 'త్రికాల' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

**రిత్విక్ వేట్లా సమర్పణలో రాధిక, శ్రీనివాస్ నిర్మాతలుగా శ్రీ సాయిదీప్ చాట్లా, వెంకట్ రమేష్ దాడి సహ నిర్మాతలుగా త్రికాల సినిమాను మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్నారు. శ్రద్ధా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్, సాహితి అవంచ, ఆమని, ప్రభాకర్, అంబటి అర్జున్, రౌడీ రోహిణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.**

'యుద్ధం రేపటి వెలుగు కోసం.. కానీ ఈ అంధకాసురిడి యుద్ధం వెలుగుని నాశనం చేయడానికి'.. అంటూ తనికెళ్ల భరణి డైలాగ్స్‌తో మొదలైన ట్రైలర్.. యాక్షన్ సీక్వెన్స్, గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్నీ కూడా హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి. 'ఒక సైక్రియార్టిస్ట్‌గా ఛాలెంజింగ్ కేసుని చూస్తున్నా' అంటూ శ్రద్ధా దాస్ పాత్రను ఈ ట్రైలర్‌లో పరిచయం చేశారు. మాస్టర్ మహేంద్రన్ చేసే యాక్షన్ సీక్వెన్స్, ట్రైలర్ చివర్లో అజయ్ విశ్వరూపం, డైలాగ్స్ అదిరిపోయాయి. త్రికాల ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను చిత్రయూనిట్ శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అజయ్ మాట్లాడుతూ.. 'మణి గారు నాకు రెండు, మూడేళ్ల క్రితం త్రికాల కథ చెప్పారు. బడ్జెట్ ఎక్కువ అయ్యేట్టుంది ఎలా చేస్తారో అనుకున్నా. ఇంత వరకు నాకు ఏం చూపించలేదు. నేరుగా ఇక్కడే ట్రైలర్‌ను చూశాను. అద్భుతంగా వచ్చింది. మణి, శ్రీనివాస్ గారు ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తుంటారు. అందరూ ది బెస్ట్ ఇచ్చారు. మహేంద్రన్ అందరి కంటే చాలా సీనియర్. మంచి చిత్రాన్ని తీశాం. క్వాలిటీ అద్భుతంగా ఉంది. ఈ సినిమాను అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు. అంబటి అర్జున్ మాట్లాడుతూ.. 'త్రికాల ట్రైలర్ చూశాక అందరికీ ఈ మూవీ ఏంటో అర్థం అవుతుంది. మణి గారి నమ్మకం మీద ఈ మూవీ కోసం నిర్మాతలు భారీగా ఖర్చు పెట్టారు. ఈ చిత్రం అద్భుతంగా వచ్చింది. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. మాస్టర్ మహేంద్రన్ మాట్లాడుతూ.. 'త్రికాల సినిమా కోసం నిర్మాతలు చాలా కష్టపడ్డారు. ఈ మూవీ కోసం చాలా రీ షూట్ జరిగింది. కానీ ఎప్పుడూ కూడా వారు ప్రశ్నించలేదు. మణి ఈ మూవీని అద్భుతంగా తీశాడు. చాలా టాలెంట్ ఉన్న పర్సన్. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన మణికి థాంక్స్. పని విషయంలో కెమెరామెన్ చాలా వయలెంట్. అజయ్ గారు చాలా మంచి యాక్టర్. ఆయన్నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. రవి వర్మ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. సాహితి చాలా మంచి వ్యక్తి. శ్రద్ధా దాస్ గారు ప్రతీ విషయాన్ని ఎంతో నిశితంగా పరిశీలిస్తారు. మా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. సమ్మర్‌లో మా సినిమా రాబోతోంది. అందరూ మా చిత్రాన్ని సపోర్ట్ చేయండి' అని అన్నారు. రవి వర్మ మాట్లాడుతూ.. 'త్రికాల ట్రైలర్ చాలా బాగుంది. చిన్న పాత్రగా మొదలైనా.. సినిమా అంతా నన్ను వాడేశారు. సినిమా అద్భుతంగా వచ్చింది. మధ్యలో ఎన్ని సమస్యలు వచ్చినా కూడా చివరి వరకు నిలబడి దర్శక, నిర్మాతలు సినిమాను నిలబెట్టారు. ఈ చిత్రానికి అందరి సపోర్ట్ ఉండాలి' అని అన్నారు. సాహితి మాట్లాడుతూ.. 'త్రికాలలో నటించడం ఆనందంగా ఉంది. ఈ మూవీ ట్రైలర్ అద్భుతంగా వచ్చింది. సినిమా కూడా అంతే అద్భుతంగా ఉంటుంది. అన్ని వర్గాల ఆడియెన్స్‌ను అలరించేలా చిత్రం ఉంటుంది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. థియేటర్లో మా సినిమాను చూసి ఆదరించండి' అని అన్నారు. దర్శకుడు మణి మాట్లాడుతూ.. 'అజయ్ గారికే ఈ కథను ముందుగా చెప్పాను. వీఎఫ్ఎక్స్ గురించి జాగ్రత్తగా చూసుకో అని ఆయన సలహా ఇచ్చారు. త్రికాల సినిమాటిక్ యూనివర్స్ అని ట్రైలర్‌లో పెట్టాం. అంబటి అర్జున్ ఒక్క రోజే షూటింగ్ చేశారు. అదేంటో ఫ్యూచర్‌లో తెలుస్తుంది. ఈ మూవీకి నాతో పాటు అన్ని రోజులు పని చేశాడు మహేంద్రన్. సాహితి పాత్రను ఎక్కువగా రివీల్ చేయకూడదని అనుకున్నా. రూప కారెక్టర్ సర్ ప్రైజింగ్‌గా ఉంటుంది. సెట్‌లో రవి వర్మ గారు ఎప్పుడూ ఇది జరుగుతుందా? అని కంగారు పడుతుండేవారు. సాయిదీప్, వెంకట రమేష్ సెట్‌లో చాలా కష్టపడ్డారు. షాజిత్, హర్ష వర్ధన్ రామేశ్వర్ సంగీతం అద్భుతంగా ఉంటుంది. మా నిర్మాతలు రాధిక, శ్రీనివాస్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డారు. మేం ఈ మూవీ కోసం చాలా వదులుకున్నాం. నా రైటింగ్, డైరెక్షన్ డిపార్ట్మెంట్ చాలా సపోర్ట్ చేసింది. అజయ్ గారు మాకు ఈ ప్రయాణంలో అండగా నిలబడ్డారు. మా చిత్రం సమ్మర్‌లో రాబోతోంది. అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు. నిర్మాత రాధిక మాట్లాడుతూ.. 'త్రికాల ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కు వచ్చినవారందరికీ థాంక్స్. సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలి అని, మన సూపర్ హీరోల్ని అందరికీ చూపించాలని త్రికాల సినిమాను తీశాం. బ్యాట్ మ్యాన్, సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్‌లా మన త్రికాల ఉంటుంది. టైంతో సంబంధం లేకుండా కాపాడేవాడే త్రికాల. ఇంకా త్రికాల గురించి తెలియాలంటే సినిమాను చూడాల్సిందే. మాకు మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'త్రికాల మూవీకి సీజీ వర్క్ ఎక్కువగా అవసరం పడింది. అందుకే ఈ మూవీ లేట్ అవుతూ వచ్చింది. మన పురాణాల్లోనే హనుమాన్, భీమ్ వంటి సూపర్ హీరోలున్నారు. మనం ఓ ఫిక్షనల్ హీరోని సృష్టించాలని అనుకున్నాం. అలా పుట్టిందే ఈ త్రికాల. సమ్మర్‌లో ఈ మూవీని రిలీజ్ చేయబోతున్నామ'ని అన్నారు. సహ నిర్మాత సాయిదీప్ మాట్లాడుతూ.. 'త్రికాల ఒక గొప్ప చిత్రం కాబోతోంది. ఇది మేం ఎంతో కష్టపడి చేశాం. మా ఆర్టిసుల సహకారం మరవలేనిది. ప్రాస మణి, మహేంద్రన్ అద్భుతంగా నటించారు. సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ మూవీని తీశాం. పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితోనే ముందుకు వెళ్తున్నామ'ని అన్నారు. సహ నిర్మాత వెంకట్ రమేష్ మాట్లాడుతూ.. 'త్రికాల కోసం అందరూ ఎంతో అంకిత భావంతో పని చేశారు. ప్రాణం పెట్టి అందరూ పని చేశారు. మా చిత్రానికి మీడియా, ఆడియెన్స్ నుంచి సహకారం లభించాలి' అని అన్నారు. కెమెరామెన్ పవన్ మాట్లాడుతూ.. 'త్రికాల సినిమా జర్నీలో నాకు మణి గారు ఎంతో అండగా నిలబడ్డారు. సినిమా అద్భుతంగా వచ్చింది' అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ షాజిత్ మాట్లాడుతూ.. 'నాది కేరళ. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన మణి గారికి థాంక్స్. ఈ చిత్రం అద్భుతంగా వచ్చింది. ఈ మూవీ ఏంటో రిలీజ్ అయ్యాక అందరికీ తెలుస్తుంది' అని అన్నారు. లిరిసిస్ట్ రాకెందు మౌళి మాట్లాడుతూ.. 'మణి నాకు ఎన్నో ఏళ్ల నుంచి తెలుసు. త్రికాలను అద్భుతంగా తీశాడు. ఇదొక ఫ్యాంటసీ థ్రిల్లర్. ఇదొక అద్భుతమైన చిత్రం కానుంది. థియేటర్లో ఈ మూవీని చూస్తేనే కిక్కు వస్తుంది. నేను ఇందులో మంచి పాటలు రాశాను. అందరూ సినిమాను థియేటర్లోనే చూడండి' అని అన్నారు. త్రికాల సినిమాకు కెమెరామెన్ పవన్ చెన్నా అద్భుతమైన విజువల్స్ అందించాడు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ త్రికాలను చూపించాడు. ఇక షాజిత్ హుమాయున్, హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్ అదిరిపోయింది. వీఎఫ్ఎక్స్ అయితే నెక్ట్స్ లెవెల్లో ఉన్నాయి. ఈ ట్రైలర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. సమ్మర్ స్పెషల్‌గా ఈ మూవీని ఏప్రిల్‌లో రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేస్తున్నారు.



## "హే చికితా" షూటింగ్ ప్రారంభం

అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ LLP బ్యానర్ల పై ఎన్. అశోక ఆర్ ఎన్ యస్ , 'గరుడవేగ' అంజి కలిసి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న చిత్రం "హే చికితా". యువ దర్శకుడు ధన్‌రాజ్ లెక్కల, కథ, కథనం, దర్శకత్వంతో నూతన దర్శకుడుగా పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రం లో వైఫ్ ఆఫ్ ఫేమ్ అబినవ్ మణికంట, దివిజ ప్రభాకర్, తన్మయి హీరో, హీరోయిన్లగా నటిస్తుండగా, 30 years పృథ్వీ రాజ్, డైరెక్టర్ దేవి ప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీర శంకర్, బలగం సుజాత, సాయి నాయుడు, అశోక్ వర్ధన్, నేత, సాయి కౌశిక్, క్రాంతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇతర ముఖ్యమైన పాత్రలో మై విలేజ్ షో అంజి మామ, గంగవ్వ, రాజశేఖర్ నటిస్తున్నారు. ఈ మూవీ టైటిల్ ని డైరెక్టర్ అజయ్ భూపతి లాంచ్ చేశారు. అనుసూయ భరద్వాజ్, సాయి రాజేష్ ,వశిష్ట ఎన్ సింహ సోషల్ మీడియా వేదికగా రివిల్ చేశారు.అందరికీ వాలెంటైన్స్ డే విషెష్ తెలుపుతూ ఈ చిత్రం షూటింగ్ ఈ రోజు నుంచి ప్రారంభమైయింది. తెలంగాణ, ఆంధ్రాలోని పలు అద్భుతమైన లొకేషన్ లో శర వేగంగా షూటింగ్ జరుపుకోనుంది.చరణ్ అర్జున్ అద్భుతమైన సంగీతాని అందించిన ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా 'గరుడవేగ' అంజి చేయునున్నారు. ఎడిటర్ గా మధు పని చేస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రవిందర్ బెక్కం. నటీనటులు: అబినవ్ మణికంట, దివిజ ప్రభాకర్, తన్మయి, 30 years పృథ్వీ రాజ్, డైరెక్టర్ దేవి ప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీర శంకర్, బలగం సుజాత, సాయి నాయుడు, అశోక్ వర్ధన్, నేత, సాయి కౌశిక్, క్రాంతి, మై విలేజ్ షో అంజి మామ, గంగవ్వ, రాజశేఖర్ తదితరులు





## సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైన W/O అనిర్వేష్

గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకంపై మహేంద్ర గజేంద్ర సమర్పణలో గంగ సప్తశిఖర దర్శకత్వంలో వెంకటేశ్వర్లు మెరుగు, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా జబర్దస్త్ రాంప్రసాద్, జెమినీ సురేష్ , కిరీటి , సాయి ప్రసన్న ,సాయి కిరణ్ , నజియా ఖాన్ , అద్వైత చౌదరి తదితరులు నటించిన W/O అనిర్వేష్ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అయింది. చిత్రం చూసిన సెన్సార్ సభ్యులు దర్శకుడు ప్రతిభను ప్రశంసించారు. దర్శకుడు గంగ సప్తశిఖర కొత్త తరహా స్క్రీన్ ప్లే తో అలరించబోతున్న ఈ సినిమాకి స్క్రీన్ ప్లే అందించారు సీనియర్ రైటర్ బాబీ కెఎస్ఆర్. విభిన్న పాత్రలలో ప్రేక్షకులకు దగ్గరవుతున్న జబర్దస్త్ రాంప్రసాద్ హీరోగా ఒక కొత్త రకమైన క్రైమ్ థ్రిల్లర్ స్టోరీని ఎంగేజింగా ప్రేక్షకులకు చూపించబోతున్నటువంటి ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుందని చిత్ర బృందం ఆశిస్తుంది. సంగీత దర్శకుడు షణ్ముఖ మ్యూజిక్ ఈ సినిమాకి ప్రాణం పోసింది. వి ఆర్ కె నాయుడు కెమెరామెన్ గా తన ప్రతిభను చూపించారు. అతి త్వరలో రిలీజ్ కానున్న ఈ చిత్రాన్ని ఎస్ కె ఎం ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర తెలంగాణలో త్వరలో రిలీజ్ చేయబోతున్నారు.

## డాకు మహారాజ్ ఓటీటీ తేదీ ఫిక్స్

బాలకృష్ణ అభిమానులకు గుడ్‌న్యూస్. సంక్రాంతికి విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న డాకూ మహారాజ్ ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ తేదీ ఖరారైంది. ఏ ఓటీటీలో ఎప్పుడు స్ట్రీమింగ్ కానుందో చూద్దాం.నందమూరి బాలకృష్ణ హీరోగా కొల్లి బాబి తెరకెక్కించిన డాకూ మహారాజ్ సినిమా సంక్రాంతికి విడుదలైంది. సంక్రాంతికి విడుదలైన మూడు సినిమాల్లో ఇదొకటి.

వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ కొట్టగా రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ బోల్తా పడింది. ఇక బాలయ్య నటించిన డాకూ మహారాజ్ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. గేమ్ ఛేంజర్ అప్పుడే ఓటీటీలో వచ్చి వారం రోజులు అవుతోంది. ఈలోగా డాకూ మహారాజ్ డిజిటల్ హక్కుల్ని సొంతం చేసుకున్న ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఫిబ్రవరి 21 నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని తెలిపింది. అనగనగా ఒక రాజు..చెడ్డవాళ్లు అందరూ డాగు అనేవాళ్లు. కానీ మాకు మాత్రం మహారాజు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. డాకూ మహారాజ్ తెలుగుతో పాటు హిందీ , తమిళం, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజల బాధల్ని తీర్చేందుకు వెళ్లిన ఓ సివిల్ ఇంజనీర్ కథ ఇది. తాగు నీటి కష్టాలు తీర్చేందుకు వెళ్లిన ఆ ఇంజనీర్‌ను గ్రానైట్ క్వారీలో ప్రజల్ని కూలీలుగా పని చేయించుకుంటున్న ఓ కుటుంబం అడ్డుకుంటుంది.

## పరమాత్మ, ప్రకృతికి గుర్తుగా ఏర్పాటు చేసిందే ఈశ్వర లింగం



**కోదాడ ఫిబ్రవరి 16 ( సాక్ష్యం)** పరమాత్మ, ప్రకృతికి గుర్తుగా ఏర్పాటుచేసిందే ఈశ్వర లింగం అని త్రైత సిద్ధాంతం కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో త్రైత సిద్ధాంత గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. లక్షల సంవత్సరాల క్రితమే భారతదేశంలోని పూర్వీకులు దేవుడి గురించి తెలుసుకున్నారని, శృంగార కోణంలో కాకుండా బ్రహ్మవిద్యా శాస్త్రం ప్రకారం సర్వజీవరాశులకు బీజదాత అయిన దేవుడికి గుర్తుగా ఆకారం లేని రాయిని లింగంగా, ప్రకృతికి గుర్తుగా పాణిమట్టమును ఏర్పాటు చేసి, స్వయంశక్తి లేని ప్రకృతికి ఇరుసుగా పరమాత్మ ఉన్నాడని తెలిపేలా పాణిమట్టం మధ్యలో లింగాన్ని ఉంచి భావపూరితంగా ఈశ్వర లింగం ఏర్పాటు చేశారన్నారు. దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని, ఈశ్వరలింగంపై మూడు విభూతి రేఖలను ఉంచి, మధ్యాత్మను ఆరాధించాలని మధ్య రేఖపై కుంకుమ బొట్టు ఉంచారని వివరించారు. ఎంతో ఉన్నతంగా ఏర్పాటుచేసిన ఈశ్వరలింగం కాలక్రమంలో శంకరుడు, పార్వతి, వీరికి సంతానం గణపతి, సుబ్రహ్మణ్య స్వామి ఇలా పురాణ కథలు సృష్టించి, శివలింగ ఆరాధన చేసేవారిని శైవులు అని పిలుస్తూ పూర్తిగా దారితప్పారన్నారు. ఆయా విషయాలు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన దేవాలయ రహస్యాలు గ్రంథంలో పూర్తిగా వివరించబడ్డాయన్నారు. ప్రచారంలో దైద శ్రీనివాస్, వంగాల మహేష్, విజయ, జాస్తి శివరామకృష్ణ, నరసింహారావు పాల్గొన్నారు.

## బెంగుళూరు ఏసీ బస్సులలో 10% ఫ్లాట్ తగ్గింపు



**నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 16 :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బెంగుళూరు ఏసీ బస్సుల బేసిక్ టికెట్ చార్జీపై 10 శాతం రాయితీ ప్రకటించింది. ఈ రాయితీ ఏసీ స్లీపర్, ఎసీ సీటర్, రాజధాని బస్సులకు వర్తిస్తుందని నిజామాబాదు రీజినల్ మేనేజర్. టి. జోస్నా తెలిపారు. ప్రయాణీకులకు ఉన్నత స్థాయి ప్రయాణాన్ని మరించ అందుబాటులో ఉంచడం, సౌకర్యవంతంగా చేయడం లక్ష్యంగా ఈ ఆఫర్ ప్రవేశ పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రయాణీకులు ఈ ఆఫర్ ను ఉపయోగించుకొని 10 శాతం తగ్గింపు టికెట్ చార్జీతో చౌకైన సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలనీ కోరారు. ఈ తగ్గింపు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అన్ని ఏసీ బస్సుల ద్వారా అందుబాటులో ఉన్న హైదరాబాద్ నుండి బెంగుళూరు రూట్లలో వర్తిస్తుందని, మరిన్ని వివరాలకు ముందస్తు రిజర్వేషన్ కొరకు సంస్థ వెబ్ సైట్ www. tgsrtcbus in ద్వారా లేదా మీకు సమీప బస్సు రిజర్వేషన్ కౌంటర్ నందు కూడా టిక్కెట్ బుక్ చేసుకునే సౌకర్యం కలదని తెలిపారు.

## పసుపు మద్దతు ధర కోసం 17న రైతు దీక్ష



**ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 16 :** పసుపునకు మద్దతు ధర కల్పించాలని (17 నుంచి) సోమవారం నుంచి రిలే దీక్షలు చేయనున్నట్లు రైతులు వినోద్ రెడ్డి, వెల్మ ముత్యంరెడ్డి, నక్కల రాములు, వన్నెల గంగారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆర్మూర్ ప్రెస్ క్లబ్లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రైతులకు పసుపు మద్దతు ధర రూ. 17వేలు పెంచాలని, ప్రస్తుతం ఉన్న ధర రూ. పదివేలు రైతులకు గిట్టుబాటు కావడం లేదన్నారు.

రైతులకు పసుపు ధర పెంచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. దీక్షలు 17 నుంచి 21 వరకు ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు. పసుపు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి మద్దతు తెలపా లని కోరారు.

## ముస్లింల కోసం రేవంత్ కులగణన



* ఎన్నికలతో బిజెపి సత్తా చూపిస్తుంది
* బిజెపి నేత ఎంపి లక్ష్మణ్

**నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 16 :** కాంగ్రెస్ సర్కార్ నిర్వహించిన కులగణన పై రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఘాటుగా స్పందించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింల కోసమే రేవంత్ రెడ్డి కులగణన చేశారని ఆరోపించారు. కులాల మధ్య చిచ్చు పెడుతు కుల రాజకీయాలు చేస్తున్నారన్నారు. బీసీల జాబితాలోకి ముస్లింలను చేర్చి వారి పొట్టగొడుతున్నారని విమర్శించారు. బీసీల హక్కులను హరింపజేయడం రాహుల్ గాంధీ రోల్ మోడల్ లా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువ య్యారన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి రాష్ట్రంలో రాజకీయంగా నూకలు చెల్లాయన్నారు. దేశమంతా బీజేపీ గాలి వీస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో మలుపు కాబోతోందన్నారు.ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ కు నిరుద్యో గులు ఎందుకు ఓట్లేయాలన్నారు. టీచర్లకు డీఏ లు, పీఆర్సీ లు ఇవ్వకుండా ఓట్లు ఎలా అడుగుతారని నిలదీశారు. కుల గణన పై చిత్త శుద్ధి లేకనే రేవంత్ రీ సర్వే చేపడతున్నారన్నారు.

ఏడాది గడిచిన రూ.8000 కోట్ల ఫీజు రీయింబర్స్ బకాయిలు చెల్లించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. నిరు ద్యోగ యువతను కేసీఆర్ మోసం చేశాడన్నారు. రేవంత్ రెడ్డి టైం పాస్ పాలన చేస్తున్నారని విమర్శించారు. కార్య క్రమంలో ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ గుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షు డు దినేశ్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, టీ చర్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రసన్నహరికృష్ణ, సాయన్నలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

* ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఐక్యతే బీఎస్పీ లక్ష్యం
* బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్



**నిజామాబాద్ :** రాష్ట్ర విధాన సభ కు ఎంపిక చేసుకునే అభ్యర్థులు కీలక చట్టాలు చేయడంలో కీలక భూమిక ఉంటుందని, కాబట్టి నిష్ణాతులైన వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన ఓ ప్రైవేట్ హోటల్ లో మీడియాతో మాట్లాడారు. బీఎస్పీ పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ కి పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న సాయన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులు లను, ఉపాధ్యాయులను కోరారు. ఆయా రాజకీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న వారు పక్కగా వ్యాపారాలను కాపాడుకోవడానికి పోటీ చేస్తున్నారని, విద్యార్థులకు కనీస ఫీజును తగ్గించలేని వారు ఇప్పుడు పోటీ చేయడం వెనక ఆంతర్యం ఏమిటో గుర్తించాలని తెలిపారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ ప్రత్యేకంగా నిరుద్యోగ నిర్మూలన కోసం కృషి చేశారని ఎమ్మెల్సీ అయితే నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తారని అన్నారు. నిజాయితీగా ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేస్తూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే ఓల్డ్ పెన్షన్ విధానం రావాలంటే సాయన్న ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మరోవైపు విద్యను పూర్తిగా ప్రైవేటుకరణ చేసే దిశలో రాజకీయ పార్టీల ఉన్నాయని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టి బీసీ లను అది నుంచి అన్యాయం చేస్తుందని అన్నారు. మొదటి నుంచి ఎన్నో కమిషన్లు చేసిన వాటి నివేదికలను బయటకు తీయకుండా తొక్కి పెట్టిందని చెప్పారు. కాన్షిరాం ఆధ్వర్యంలో మండల్ కమిషన్ కోసం ఉద్యమించి బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు తీసుకు వచ్చారని అన్నారు. కమండల్ కమిషన్ అంటూ బిజెపి మండల కమిషన్ కు వ్యతిరేకంగా పని చేసిందని అన్నారు. ఇలా కీలక రాజకీయ పార్టీల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు రిజర్వేషన్లు లేకుండా కుట్ర చేస్తుందని అన్నారు. దేశంలో పేరు మోసిన విద్య సంస్థలలో అగ్రవర్ణ కులాల ఉద్యోగులే అత్యధిక సంఖ్యలో ఉన్నాయని ఇటీవల ఆర్ టీ ఐ ద్వారా ఈ ఇషయం వెలుగులోకి వచ్చిందని అన్నారు. కాన్షీరాం ఇచ్చిన నినాదం "ఎవరు ఎంతో వారికి అంత వాటా" ప్రకారమే ఇప్పుడు ఉద్యమాలు జరుగుతున్నాయని అన్నారు. అగ్ర కులలో పేదలు ఉన్నారని, వారికి రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బి ఎస్ పి మద్దతు ఇస్తుందని అన్నారు. బీసీ బిడ్డలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యాతకర సాయన్న లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిరెడి ఈశ్వర్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పాండు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్, నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలకు చెందిన బీఎస్పీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ప్రతి పక్ష నాయకులు అనవసరపు మాటలతో కాలం వెళ్ళబోస్తున్నారు



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**నిజామాబాద్, ఫిబ్రవరి16 (సాక్ష్యం)** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి నూడా చైర్మన్ కేశ వేణుతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా జీవన్ రెడ్డి, అరవింద్ స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని,కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిం దని, కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత వచ్చిందని,అరవింద్ బిసి కుల గణనపై మాట్లాడుతున్నాడని, కుల గణన విషయంలో బీజేపీ పాత్ర ముక్యంగా అరవింద్ యొక్క అభిప్రాయం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు అప్పుడప్పుడు వస్తూ ప్రభుత్వంపై మాట్లాడితే ఉరుకునేది లేదు అని,అలా చేస్తే మీ స్థాయి తక్కువ చేసున్నవాడివి అవుతావని ,రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన విజయవంతంగా జరిగిందని,కులగణన చేయడం ద్వారా ఎవరి వాటా ఎంత అని తెలిస్తే తమ ఉనికికే ప్రమాదం అవుతుందని,ప్రతి ఒక్కరు తమ వాటా అడుగుతారని అరవింద్ భయపడుతున్నాడని బీసీ, కుల గణన చెయ్యాల వద్దాఅని బండి సంజయ్ అరవింద్ చెప్పాలని, బీసీ లో మైనారిటీలు ఎలా ఉంటారని బీజేపీ ప్రశ్నిస్తుందని, మరి మోదీ ప్రవేశ పెట్టిన ఈడబ్ల్యూఎస్ కోటలో మైనారిటీలు లేరా అని ప్రశ్నించారు.భారాసా చేసిన పాపాలు కడగడానికే కాంగ్రెస్ ప్రభుత్వానికి సంవత్సర కాలం పట్టిందని,కవిత అబద్దాలు మాట్లాడుతూ విలువ తగ్గించుకోవద్దని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థిగా నరేందర్ రెడ్డి కి టికెట్ ఇవ్వడం జరిగిందని,రేపు బోర్గంలోని భూమారెడ్డి గార్డెన్లో జూపల్లి కృష్ణ రావు ఆధ్వర్యంలో ఏమ్మెల్సీ సన్నాహక సమావేశం జరుగుతుందని తెలిపారు.
అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఎమ్మెల్సీ అభ్యర్థి లేడు అని మాట్లాడుతున్నాడని ఇది అరవింద్ కు బుద్ధిలేని తనానికి నిదర్శనమని,కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అని, జిల్లా పట్టభద్రులు నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని,ఉపాధ్యాయ ఏమ్మెల్సీకి సంబంధించి ఉపాధ్యాయులకే వదిలేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని ఆయన అన్నారు. బీజేపీ అనేది ఒక జుటా బద్మాష్ పార్టీ అని, బీసీలుగా ఉన్న బీజేపీ నాయకులు బీసీ కులగణనను వ్యతిరేకిస్తున్నారని అది వాళ్ల పిచ్చితనానికి నిదర్శనం అని ఆయన అన్నారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి,జిల్లాఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబెర్ జావీద్ అక్రం, కార్పొరేటర్ గడుగు రోహిత్, యూత్ కాంగ్రెస్ నగర మాజీ అధ్యక్షులు ప్రీతం,తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక వర్గానికి నిధులు పెంచాలి



ప్రజా సంఘాల డిమాండ్

**బోధన్, సాక్ష్యం, ఫిబ్రవరి 16 :** కేంద్రం తెలంగాణకు ద్రోహం చేసినందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ను సవరించి, మార్పులు, చేర్పులు చేసి, శ్రామిక వర్గానికి నిధులు పెంచాలని ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వర్ని మండల కేంద్రంలో తెలంగాణకు ద్రోహం - బడా బాబులకు భోజ్యం అనే అంశంపై కేంద్ర బడ్జెట్ మీద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చర్చ - గోష్టి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. నిజామాబాదులో జాతీయ పసుపు బోర్డు కు నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. బోధన్ నుండి బీదర్ వరకు రైల్వే లైన్ చర్చ చేయలేదని ఆరోపించారు. జక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి నిధులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఊసెత్తాలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ద్రోహం చేసినందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ చర్చ - గోష్టి లో సీఐటీయూ, గ్రామపం చాయతీ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, అంగన్ వాడీ యూనియన్, పలు యూనియన్ ల నాయకులు నన్నే సాబ్, సాయిలు, లింగం, మల్లేష్, జీశాన్, అలీ పాషా, సురేష్, సాయిలు, మంగాదేవి కేంద్ర బడ్జెట్ పై మాట్లాడుతూ బడ్జెట్ సవరణ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

## మార్పుతోనే సమసమాజ నిర్మాణం



రొడ్డరాజన్న సంస్కరణ సభలో వక్తల ప్రకటన

**నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం ఫిబ్రవరి 16 :** సమ సమాజ నిర్మాణం జరగాలంటే సమాజంలో మార్పు జరగడం ద్వారానే సమ సమాజం నిర్మాణం జరుగుతుందని మాజీ డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంస్మరణ సభలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. నేటి రోజు ఆర్మూర్ పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కాలేజీలో జరిగిన రొడ్డ రాజన్న సంస్మరణ సభలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న డిటిఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు డాక్టర్ లచ్చయ్య, ఎల్ శ్రీధర్, ప్రస్తుత రాష్ట్ర ఉపాధ్యక్షులు శంతన్, జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య లు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే రోజు రొ డ్డ రాజన్న ఆకస్మికంగా మరణించడం ద్వారా ఒక సామాజిక ఆలోచన కలిగిన ఉద్యమకారున్ని, డిటిఎఫ్ కోల్పోయినట్లు అయిందని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆయన ఆదర్శాలు, ఉద్యమ స్ఫూర్తి కొనసాగించడమే ఆయనకు సమర్పించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.

ఆదివారం ఆర్మూర్ లోని సిద్ధార్థ జూనియర్ కాలేజీలో ఏర్పాటైన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సామాజిక ఉద్యమ కారులు మరణించినప్పటికీ వారి ఆశయాలు లక్ష్యాలు మన ముందు ఉంటాయని వాటిని ఆచరించి కొనసాగించడం ద్వారానే రాజన్నకు సమర్పించే నిజమైన నివాళి అని ఆయన బాటలో అందరు పయనించాలని, ఆయన ఆచరణను కొనసాగించాలని అప్పుడే సమాజ మార్పుకు కృషి చేసిన వారమౌతామని నాయకులు పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, డి సత్యనంద్, తోపాటు డిటిఎఫ్ నాయకులు పెంటన్న, విజయ్ కుమార్, రాజేందర్, అశోక్, షేక్ మదర్ జాన్ విల్సన్ స్నేహితులు, రాజేశ్వర్ పెద్దన్న, కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు మాక్ టెస్ట్



**నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 16 :** నిజామాబాద్ జిల్లాకేంద్రంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ, శ్రీ భాష్యం, ఎస్సార్ విద్యా సంస్థలకు చెందిన పదో తరగతి విద్యార్థులు దాదాపు 3వేల మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది రాజేందర్ రెడ్డి, కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ రజనీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు మహేష్, గణేష్, నాయకులు వేణు, మారుతి, వైష్ణవి, దుర్గ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏం ఎల్ పార్టీ నేత యాదగిరి సంస్మరణ సభ



**నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 16 :** సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ యాదగిరన్న సంతాప సభ ఈ నెల 17న నిర్వహించనున్నట్లు సుధాకర్ తెలిపారు. ఆదివారం నగరంలోని ఎన్ఆర్భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సుదీర్ఘకాలం పాటు జిల్లా కార్యదర్శిగా పనిచేసిన యాదగిరన్న సంతాప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 17న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సభఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి సాయన్న, పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్, టీయూసీఐ నాయకులు విఠల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలి

* ఎస్ఎఫ్ఐ నల్గొండ
జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 16 (సాక్ష్యం న్యూస్)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని ఆశించిన విద్యార్థులకు ప్రభుత్వం నిరాశ చూపిందన్నారు ఇప్పటికీ బకాయిలో ఉన్న 8,350 కోట్ల స్కాలర్ షిప్ రియంబర్స్మెంట్ లను ప్రభుత్వం విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్కాలర్ షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు స్కాలర్ షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19,20వ తారీకు నాడు నల్లగొండ పట్టణంలో నిర్వహిస్తున్నారు. ఈ మహాసభలను అత్యంత జయప్రదం చేయడం కొరకు ఎస్ఎఫ్ఐ ప్రతి ఒక్క కార్యకర్త తమ సహాయశక్తుల మేరకు విజయం చేయాలని కోరారు అనంతరం నూతన కమిటీని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్ మనీ తరుణ్ కుమార్ ఈశ్వర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## కందూరు దేవస్థానం వద్ద విశ్రాంతి గదుల నిర్మాణానికి భూమి పూజ



**దేవరకద్ర సాక్ష్యం ఫిబ్రవరి 16** దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలం కందూరు శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద విశ్రాంతి గదుల నిర్మాణానికి ఆదివారం దేవరకద్ర బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఎంపీ ల్యాండ్స్ నిధుల నుండి ఎంపీ డీకే అరుణమ్మ దేవస్థానం వద్ద విశ్రాంతి గదుల నిర్మాణానికి నిధులు కేటాయించారు. అట్టి పనులను కొండ ప్రశాంత్ రెడ్డి దేవస్థానం వద్ద భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో తాము సంపాదించిన సంపాదనలో కొంతైనా ఖర్చు చేయడానికి ప్రయత్నించాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, అడ్డాకుల మండల అధ్యక్షుడు రమేష్ లతోపాటు నాయకులు గట్టు మల్లేష్, అప్పరాల విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలలో కింగ్‌షోతో ఖాన్ కరాటే కరాటే విద్యార్థుల ప్రతిభ



గ్రాండ్ ఛాంపియన్ షిప్ అందించిన మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

**మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 16:** జాతీయస్థాయి కరాటే పోటీలలో కింగ్ షోతో ఖాన్ కరాటే కరాటే విద్యార్థులు గ్రాండ్ ఛాంపియన్ షిప్ అందించిన మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నారాయణ పేట పట్టణంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 24వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం జరిగాయి. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 1000 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలకు మహబూబ్నగర్ పట్టణానికి చెందిన కింగ్ షోతో ఖాన్ కరాటే డు ఇండియా కి చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు వెండి పథకాలతో పాటు గ్రాండ్ ఛాంపియన్షిప్లు కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారు బి కే ఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి గారు చేతుల మీదుగా గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధిం చిన మొహమ్మద్ హుజైఫా షరీఫ్ , బాలికలలో హాఫ్స బేగం లను గ్రాండ్ ఛాంపియన్షిప్ అందించడం జరిగింది అదేవిధంగా ఆయేషా బేగం బంగారు పతకం ఉమ్మే ఖ్రిజా బేగం బంగారు పతకం సాధించారు ఈ విద్యార్థులను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలు విశాఖపట్నంలో కూడా ఇదేవిధంగా విజయకేతనం ఎగురవేశారని ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించిన మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీహరి గారు అని క్లబ్బు ఫౌండర్ మహమ్మద్ జహంగీర్ పాషా ఖాద్రి తెలిపారు

## కోరం సురేందర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 16(సాక్ష్యం)** మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామానికి చెందిన కోరం సురేందర్ శనివారం రాత్రి 12 గంటలకు కిడ్నీ నొప్పితో బాధపడుతు సురేందర్ తన సొంత గ్రామం అయినా కంతనపల్లి లో తన ఇంట్లో తుది శ్వాస విడిచారు సురేందర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు, ఇట్టి విషయాన్నీ తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి సురేందర్ పార్థవదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంభానికి పూర్తి భరోసా ఇచ్చి వారికి వారి కుటుంభానికి ఎటువంటి సమస్యలోనైన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని వారి కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చిన మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం నాగేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు డబ్బాకట్ల శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు చిట్యాల అరుణ్ కుమార్, ముదురుకొల్లా బిక్షపతి ,ఏటూరు మాజీ సర్పంచ్ సిద్దబోయిన సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యం వహించిన వార్డెన్ హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాగర్



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 16(సాక్ష్యం)** విద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యం వహించిన పేరూరు ఆశ్రమ పాఠశాల వార్డెన్ . హెచ్ఎం ను వెంటనే సస్పెండ్ చేసి విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కమిటీ డిమాండ్. చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ మాట్లాడుతూ విద్యార్థి మృతికి కారణమైన వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్న ఐటీడీఏ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలాంటివి జరుగుతుందని వారు అన్నారు నెలకు మూడుసార్లు మెడికల్ క్యాంపులు హాస్టల్స్ లో పరిశుభ్రత లోపం వలన ఇలాంటివి జరుగుతున్నాయి కాబట్టి ఐటీడీఏ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు. విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని విద్యార్థి మృతికి కారణమైన వారిని వెంటనే విధుల నుంచి తొలగించి మృతి చెందిన విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని తల్లిదండ్రులకు న్యాయం చేయాలి స్థానికంగా వార్డెన్ మరియు హెచ్ఎం ఆశ్రమ పాఠశాలలో ఉండాలని వారు డిమాండ్ చేశారు ఇటువంటి సమస్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు విద్యార్థుల సమస్యల పరిష్కరించని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఐటీడీఏ ముట్టడి నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు

## జ్వరంతో విద్యార్థి మృతి

హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో మృతి
ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బంధువులు



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 16(సాక్ష్యం)** జ్వరంతో విద్యార్థి మృతిచెందిన ఘటన ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.స్థానిక ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సోయం వినీత్ (14) మంగళవారం నుంచి జ్వరంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో హాస్టల్ వార్డెన్ ఆసుపత్రికి తీసుకెళ్లకుండా జ్వరం మాత్రలు వేశారు అని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు . ఏటూరునాగారం తరలిస్తుండగా మృతిచెందాడు. దీంతో అతడి తల్లిదండ్రులు బంధువులు బోరున విలపిస్తున్నారు.

## ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



* హాజరైన మాధవానంద సరస్వతి
* మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**సాక్ష్యం (పాపన్నపేట పీబ్రవరి16)** మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం ప్రసన్నాంజనేయ స్వామి పున: ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాగ చవితి పురస్కరించుకొని ఆదివారం వేద బ్రాహ్మణులు శీలం కోట ప్రవీణ్ శర్మ, అనంతశర్మ, అరవింద శర్మ,శ్రీ నికేతన్ శర్మ, దిగంబర శర్మ,విశ్వనాథ శర్మ, నవీన్ శర్మ, పూజలు నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి ధ్వజస్తంభం ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట పూర్ణాహుతి హోమం చేశారు. యంత్ర ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ జీవితంలో సమయం చాలా విలువైనదని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ధార్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు కంఠం రెడ్డి తిరుపతిరెడ్డి, లావణ్య రెడ్డి, వివిధ మండలాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. భక్తులుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రెడ్ల కుంటలో చిన్న గట్టు జాతర



**కోదాడ ఫిబ్రవరి 16 ( సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని రెడ్ల కుంట గ్రామంలో లింగమంతుల జాతర రంగ వైభవంగా జరుగుతున్నట్లు లింగమంతుల జాతర దేవాలయ కమిటీ చైర్మన్ అమరబోయిన చిన్న వెంకటేశ్వర్లు రెడ్లకుంట యాదవ సంఘం కుల పెద్ద చిర్ర సైదులు ఆదివారం విలేకరులు తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ల కుంట లింగమంతుల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినమని ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో లింగమంతుల జాతర ఆదివారం రాత్రి ఉందని గ్రామంలోని యాదవ కులస్తులు నైవేద్యాలు తీసుకొని గొర్రెపోతులతో బ్యాండ్ మాలాలతో ఊరు గ్రామం పోలింగా హోలింగా గ్రామ ప్రదర్శన చేసి దేవాలయానికి యాదవ కులస్తులు పెద్ద ఎత్తున చేరుకొని దిష్టి తీసి జాతరను ప్రారంభించినట్లు చెప్పారు సోమవారం ఉదయం పూట బ్యాండ్ మేళాలతో డప్పుకులతో లింగమంతుల స్వామికి నైవేద్యం పెట్టి అంత అనంతరం వేటలని బలి చేయడం జరుగుతుందని వారు తెలియజేసినారు ఈ యొక్క లింగమంతులు జాతరకు గ్రామ పెద్దలు ఇతర గ్రామాల నుంచి బంధువులు అన్ని కులస్తులు వారు తండోపతండలుగా తరీడు రావాలని యాదవ్ సంగం కోరుతున్నది.

ఈ కార్యక్రమంలో చిర నరసింహారావు నిండు శీను , మెండు ఏడుకొండలు నరసాని వెంకటే శ్వర్లు అమర్ బోయిన రాముడు మెండు సత్యనారాయణ శ్రీరామ్ ముత్తయ్య అమరమైన గురువయ్య కుల పెద్దలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ



* ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్, బి ఆర్ ఎస్ నియోజకవర్గగా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 16(సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కోటి వృక్షార్చన గ్రీన్ ఇండియా చాలెంజ్ పోస్టర్ ను ములుగు జిల్లా కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి బడే నాగజ్యోతి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ములుగు ఇంచార్జ్ లాంజపెల్లి ప్రవీణ్, ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మి రమేష్ రెడ్డి. మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఘరిగా రఘు.వేముల పెల్లి బిక్షపతి.మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య మండల కోఆప్షన్ సభ్యులు ఎండి యూనిస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బొమ్మినేని సురేష్ రెడ్డి, దేవర రాజు, విజయ, పుర్రె స్వరూప కొమరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేలో నమోదు చేసుకోనివారు ప్రజాపాలన కేంద్రాల్లో సమాచారం అందజేయండి



* బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే
* బల్దియా వ్యాప్తంగా 8 కేంద్రాల ఏర్పాటు.
* ఈ నెల 16 నుండి 28 వరకు సమాచార నమోదుకు అవకాశం

**వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వే లో ఇప్పటివరకు నమోదు చేసుకొని వారు ప్రజా పాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే నేడోక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూతాళం వేసి ఉన్న ఇళ్లు, ఆసక్తి లేకపోవడం తదితర కారణాల వల్లసామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన ఇంటింటి సర్వే హౌస్‌లిస్ట్‌లో ఉండి సర్వే చేయని కుటుంబాలకు ఫిబ్రవరి 16 నుంచి 28 ఫిబ్రవరి వరకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇందుకోసం టోల్-ఫ్రీ నంబర్ 040-21111111 కు ఈ నెంబర్ కు ఉ.9 నుండి సా.5 గం. ల మధ్య కాల్ చేసి సమాచారం అందజేయవచ్చునని, లేదాఆన్‌లైన్ ఫారమ్ డౌన్‌లోడ్: సర్వే ఫారమ్‌ను https: //seeepcsurvey.cgg.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోని,నింపి సంతకం చేసిన తర్వాత, దానిని సమీపంలోని ప్రజా పలాన సేవా కేంద్రంలో సమర్పించవచ్చని,లేదా జీ డబ్ల్యు ఏం సి కి సంబంధించి ఖాజీపేట సర్కిల్ పరిధి లో ఐదు ప్రజా పాలన సేవా కేంద్రాలు 1) కాజీపేట సర్కిల్ ఆఫీసు నందు, 2), సుబేదారి వాటర్ ట్యాంక్ ఆఫీస్ 3) నక్కలగుట్ట వాడటం ఆఫీస్ 4) అశోక థియేటర్ ఎదురుగా మీ సేవ కేంద్రం 5) నయీమ్ నగర్ మీసేవ కేంద్రం, కాశీ బుగ్గ సర్కిల్ పరిధి లో మూడు కేంద్రాలు 1.పోచమ్మ మైదాన్ ఈ-సేవా కేంద్రం 2.కాశీ బుగ్గ సర్కిల్ ఆఫీస్-1 కేంద్రం 3. కరీమా బాద్ ఈ సేవా కేంద్రం లలో సమాచారం 040-21111111 అందజేయాలని అన్నారు. ఈ నెల 16 (ఆదివారం) ఐనప్పటికి ప్రజా పాలన కేంద్రాలు పనిచేస్తాయని ఈ అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## ఆశ్రమ పాఠశాల వద్ద మృతుని బంధువుల ఆందోళన

వార్డెన్ నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి




**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 16(సాక్ష్యం)** ములుగు జిల్లా వాజేడు మండలంలోనీ పేరూరు ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి సోయం వినీత్ (14) మృతి చెందాడు. విద్యార్థి వినీత్ మంగళవారం జ్వరం వచ్చింది. అక్కడి హెల్త్ వర్కర్ జ్వరం టాబ్లెట్ ఇవ్వడంతో ఆ పూటకు జ్వరం తగ్గింది. రెండు రోజులు సెలవు రావడంతో ఆ విద్యార్థిని ఇంటికి పంపించారు. ఇంటికి పంపిన తర్వాత మళ్లీ జ్వరం రావడంతో విద్యార్థి మేనమామ శ్రీకాంత్, ధర్మవరం ఆర్ఎంపీ వైద్యుడు వద్ద వైద్యం చేయించారు. అయినప్పటికీ తగ్గలేదు. కడుపులో నొప్పి రావడంతో ఏటూరు నాగారం వైద్యశాలకు తరలి స్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడి తల్లి శైలజ హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు.

**వార్డెన్ నిర్లక్ష్యం వల్లే. విద్యార్థి మృతి**

వార్డెన్, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థి వినీత్ ప్రాణాలు కోల్పోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. విద్యార్థి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా వైద్య సేవ లు సకాలంలో అందించినట్లయితే విద్యార్థి చనిపోయే వాడు కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతికి నిరసనగా బంధువులు ఆశ్రమ పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

## జేఈఈ ఫలితాల్లో సత్తా చాటిన యువకుడికి సన్మానం..



**దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 16** ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్ ఫలితాల్లో సత్తా చాటిన దేవరకద్ర కు చెందిన మహమ్మద్ సల్మాన్ కు స్థానిక మైనార్టీలు ఆదివారం ఘనంగా సన్మానించారు. స్థానిక రైల్వే స్టేషన్ ఏరియా కు చెందిన ఖాదర్ కుమారుడు సల్మాన్ జేఈఈ ఫలితాలలో 97.7 శాతం మార్పులు సాధించి జిల్లాలో మొదటి రాంక్ సాధించాడు. దీంతో స్థానిక మైనార్టీలు సల్మాన్ కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.

-కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షుడికి సన్మానం..

దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి. జమీల్ కు ఆదివారం స్థానిక మైనార్టీ సోదరులు ఘనంగా సన్మానించారు. ఇటీవల జమీల్ దేవరకద్ర మండలం మైనార్టీ అధ్యక్షులుగా నియమింపబడ్డారు. ఈ సందర్భంగా జమీల్ కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జమీల్ మాట్లాడుతూ మండల మైనార్టీ సోదరులకు ఏ ఆపద వచ్చినా తాను ముందుండి ఆదుకోవడానికి ప్రయత్నిస్తానన్నారు. మండల మైనార్టీ సోదరులు తమకు అన్ని విధాల సహాయ, సహాయ సహకారాలు అందించాలని జమీల్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ..



**దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 16** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ లో ఆదివారం ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 19న ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల ప్రేమ్ కుమార్ చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ తో పాటు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రహెమాన్ ధూలే ఉర్సు వేడుకలు..



**దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 16:** దేవరకద్ర లో సోమవారం హజ్రత్ ఖాజా సయ్యద్ షా రహెమాన్ దూలె రహమతుల్లా అలై ఉర్సు వేడుకలు జరగనున్నాయి. ప్రతి సంవత్సరం ఈ ఉర్సు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఉర్సు వేడుకలకు అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. సందర్భంగా సాహెబ్ దర్గాకు వెల్లవేసి రంగురంగుల పూలతో సరదాగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఉర్సు రోజు రాత్రి 7 గంటలకు ప్రత్యేక ఖవాలి తో పాటు ఫాతెహా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉర్సు వేడుకలకు వచ్చే భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ..

రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి..

**ముప్కల్ :** రాష్ట్రంలో ఎర్రజొన్న, పసుపు సాగు చేసిన రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర కిసాన్ ఖేత్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి ఆదివారం రోజు ఉదయం రాష్ట్ర రైతు కార్యాచరణ నాయకులు ప్రభాకర్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవి, కిసాన్ ఖేత్ అధ్యక్షులు బద్దం సాగర్, టౌన్ అధ్యక్షులు ముస్కు మోహన్, డీసీసీ ఉపాధ్యక్షులు సుంకరి రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఏలేటి మల్లారెడ్డి, లోక సుభాష్, ప్రశాంత్ రెడ్డి, అబ్రార్, ముస్కు శ్రీను, పోల ప్రవీణ్, కిషోర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు*..



## భావిత జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం




**సాక్ష్యం న్యూస్ సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా సదాశివ పేట పట్టణంలో భావిత జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంచదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థి వేడుకలు సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజ్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోపాటు కూడిన చదువు ఉంటే సమాజంలో మంచి పేరు నైపుణ్యాలు సాధించవచ్చని పేర్కొన్నారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు నేటి నుంచి విద్యార్థి విద్యార్థులు వార్షిక పరీక్షలు సిద్ధం కావాలని పేర్కొన్నారు గతంలో బాగా కళాశాలలో రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారని విద్యార్థులను కోరారు అనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలను అల్లరించాయి ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు కళాశాల అధ్యాపకులు మనోహర్ మల్లేశం సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవికుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శివంపేటలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు!

### మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్!!



**శివంపేట సాక్ష్యంన్యూస్:** శివంపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ రాష్ట్ర భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు శివంపేట మండల పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ముక్కలను నాటే కార్యక్రమం ఉంటుంది అని ఆ తర్వాత కేక్ కటింగ్ కార్యక్రమం చేయబడుతుంది . అని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ అన్నారు.ఈ జన్మదిన వేడుకలకు నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మెదక్ ఎమ్మెల్సీ శ్రీ శేరి సుభాష్ రెడ్డి విచ్చేయుచున్నారు అని అన్నారు. కావున మండలంలోని పార్టీ పెద్దలు నాయకులు కార్యకర్తలు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండలపార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోరిన న్యాయవాది

* కోవూరి సత్యనారాయణ గౌడ్



సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా సదాశివపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నాయకుల సమక్షంలో పట్టబద్రుల ఎలక్షన్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోరిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించి విత్ డ్రా నామినేషన్ ఫామ్ ను అందజేసిన సందర్భంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు తెలియజేస్తూ ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ, సిద్దిపేట ఓయూ పీజీ కాలేజీలో, మరియు మెదక్ నిజాంబాద్, అదిలాబాద్ కరీంనగర్ జిల్లాలలో గ్రాడ్యుయేట్స్ యొక్క పరిస్థితులు తినడానికి తిండి లేక సరైన మౌలిక వసతులు లేక బాధపడుతున్న పట్టభద్రుల యోగక్షేమాల కోసం తేదీ 10 ఫిబ్రవరి రోజున కరీంనగర్ జిల్లాలో స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీ చేయుటకు నామినేషన్ విజయవంతంగా దాఖలు చేయడం జరిగింది, అదేవిధంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి నాయకత్వాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పట్టభద్రుల సంక్షేమం కోసం ఉపయోగించుటకు, అహర్నిశలు పట్టభద్రుల సమస్యలు పరిష్కరించుటకు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం విత్ డ్రా చేసిన నామినేషన్ పత్రాన్ని తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంలో మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకు నాలుగు ఉమ్మడి జిల్లాల పర్యటన కొనసాగిస్తామని అందుకు పట్టభద్రులు అందరూ ఏకతాటిపై ఐక్యతతో కాంగ్రెస్ పార్టీని బలపరిచి మెదక్, నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎలక్షన్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మాదిగ సోషల్ మీడియా ప్రచారకులు జయరాజ్ పాల్గొన్నారు.

## నేడు శివంపేటలో భగలాముఖి శక్తిపీఠంలో ద్వితీయ వార్షికోత్సవ ఘనంగా వేడుకలు

### ఆహ్వానించువారు
### శ్రీ భగలాముఖి శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు!!




**సాక్ష్యం న్యూస్ శివంపేట:** శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో సోమవారం శక్తిపీఠం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని బగలాముఖీ ట్రస్టు చైర్మెన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ట్రస్టు సభ్యులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, శాస్త్రుల పురుషోత్తం శర్మ, పబ్బ మహేష్ గుప్త, దర్శనం వెంకటరమణ శర్మ, పత్రాల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యుల సహకారంతో ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, ప్రధాన దేవతా మండపస్థాపన, 9 గంటలకు అగ్నిప్రతిష్ట, బగలాముఖీ మహమంత్ర హోవనములు, మహాభిషేకములు, గంగ, గోదావర్యాధి పుణ్యతీర్థములతో కూడిన అష్టోత్తర శత (108) కలశ స్థాపన,తదితర కార్యక్రమాలు జరుగుతాయని వెంకటేశ్వర శర్మ తెలిపారు. భక్త జనులందరు కూడ అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి దీవెనలను అందుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వివాహ వేడుకల్లో బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్..



**దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 16** దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి తో కలిసి ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణంరాజు తోపాటు కేపిఆర్ యువసేన నాయకులు, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ ఆయిల్ క్యాప్సూల్స్‌తో ఇన్ని ప్రయోజనాలా



మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల పోషకాలు అవసరం అన్న సంగతి అందరికీ తెలిసిందే. అనేక విటమిన్లు, మినరల్స్ మనకు అవసరం అవుతుంటాయి. అలాగే మన శరీరానికి కావల్సిన పోషకాల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా ఒకటి. ఇవి అనేక జీవక్రియల నిర్వహణకు అవసరం అవుతాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మనకు ఎక్కువగా విత్తనాలు, గింజల్లో, అవకాడో వంటి పండ్లలో లభిస్తాయి. అలాగే చేపల్లోనూ ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అయితే చేపలను తినలేని వారి కోసం ఫిష్ ఆయిల్ క్యాప్సూల్స్ కూడా అందుబాటులో ఉంటాయి. ఈ క్యాప్సూల్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. డాక్టర్ సలహా మేరకు ఈ క్యాప్సూల్స్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ క్యాప్సూల్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మాత్రమే కాకుండా ఇంకా ఇతర పోషకాలు కూడా అనేకం ఉంటాయి. ఈ క్రమంలో ఫిష్ ఆయిల్ క్యాప్సూల్స్ వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**గుండె పోటు రాదు..**

ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మన గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి గుండె పోటు రాకుండా చూస్తాయి. అలాగే ఫిష్ ఆయిల్ క్యాప్సూల్స్ లో ఈపీఏ, డీహెచ్ఏ అనే సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి వాపులను తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా చూడవచ్చు. ఫిష్ ఆయిల్ క్యాప్సూల్స్‌లో విటమిన్ డి సైతం ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మనం తిన్న ఆహారాల్లో ఉండే క్యాల్షియంను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఆస్టియోపోరోసిస్, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు.

**విటమిన్ ఎ అధికం..**

ఫిష్ ఆయిల్ క్యాప్సూల్స్‌లో విటమిన్ ఎ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం ఆరోగ్యంగా మారి కాంతివంతంగా ఉంటుంఇ. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. విటమిన్ ఎ యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా సురక్షితంగా ఉంటాయి. ఫిష్ ఆయిల్ క్యాప్సూల్స్‌లో సెలీనియం కూడా ఎక్కువగానే ఉంటుంది. సెలీనియం యాంటీ ఆక్సిడెంట్‌లా కూడా పనిచేస్తుంది. ఇది కణాలు డ్యామేజ్ అవకుండా రక్షిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతుంది. పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది.

## క్యారెట్ జ్యూస్‌ను కచ్చితంగా తాగాల్సిందే



మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే కూరగాయల్లో క్యారెట్లు కూడా ఒకటి. క్యారెట్లను చాలా మంది పచ్చిగా తినేందుకే ఆసక్తిని చూపిస్తుంటారు. క్యారెట్లను కూరల్లోనూ వేస్తుంటారు. చారు వంటి వాటిల్లో క్యారెట్ల వాడకం ఎక్కువగా ఉంటుంది. అయితే క్యారెట్లను తినలేని వారు వీటిని జ్యూస్‌లా చేసి కూడా తీసుకోవచ్చు. రోజూ ఉదయాన్నే క్యారెట్ జ్యూస్ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. క్యారెట్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. క్యారెట్లతో జ్యూస్ చేసి రోజూ ఉదయాన్నే తాగితే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యారెట్లు మన శరీరానికి శక్తిని అందిస్తాయి. వ్యాధుల నుంచి బయట పడేస్తాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

క్యారెట్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో మన శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీని వల్ల శరీరం ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంటుంది. ఉదయం క్యారెట్ జ్యూస్‌ను తాగడం వల్ల రోజంతా చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్దకం పోయి యాక్టివ్‌నెస్ పెరుగుతుంది. క్యారెట్ జ్యూస్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో కడుపు ఉబ్బరం తగ్గుతుంది. క్యారెట్ జ్యూస్‌ను తాగడం వల్ల లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. వ్యాధులు నయం అవుతాయి. రోజంతా మీకు తాజాదనపు అనుభూతి కలుగుతుంది.

**కంటి చూపు పెరిగేందుకు..**

క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరరీంలో విటమిన్ ఎగా మారుతుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో చర్మం మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. చర్మం డ్యామేజ్ అవకుండా ఉంటుంది. మొటిమలు తగ్గుతాయి. చర్మం సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుని మెరుస్తుంది. దీంతో ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు.

**బరువు తగ్గడానికి..**

క్యారెట్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల అధిక బరువు తగ్గాలనుకునే వారు రోజూ క్యారెట్ జ్యూస్‌ను తాగితే ఫలితం ఉంటుంది. క్యారెట్లలో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. కడుపు నిండిన భావనలో ఉంటారు. ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో మేలు చేస్తుంది. క్యారెట్ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. క్యారెట్లను తింటున్నా లేదా జ్యూస్‌ను తాగినా మెదడుకు రక్త సరఫరా పెరుగుతుంది. దీంతో ఏకాగ్రత వస్తుంది. రోజూ ఉదయం క్యారెట్ జ్యూస్‌ను సేవిస్తే మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. బద్దకం పోతుంది. ఇలా క్యారెట్ జ్యూస్‌ను రోజూ ఉదయం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## మైసూర్ పప్పును వారంలో కనీసం 2 సార్లు తినండి..

ఎర్ర కందిపప్పు.. దీన్నే మైసూర్ పప్పు. మసూర్ దాల్ అని కూడా అంటారు. కొందరు మసూర్ పప్పు అంటారు. దీన్ని కూడా కొందరు తింటుంటారు. అయితే కంది పప్పు అంటే సాధారణ పప్పునే ఎక్కువ శాతం మంది తింటారు. కానీ మైసూర్ పప్పును తినేందుకు అంతగా ఆసక్తిని చూపించరు. సాధారణ కంది పప్పుతో పోలిస్తే మైసూర్ పప్పు ధర తక్కువే. అయితే మైసూర్ పప్పును వారంలో కనీసం 2 సార్లు అయినా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మైసూర్ పప్పును తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు. ఈ పప్పులో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మైసూర్ పప్పును తరచూ తింటుంటే అద్భుతమైన లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు.


**ప్రోటీన్లు అధికం..**

మైసూర్ పప్పులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వృక్ష సంబంధ ప్రోటీన్లు ఈ పప్పులో ఉంటాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి ఈ పప్పు చక్కని ఆహారం అని చెప్పవచ్చు. ఈ పప్పును తింటే ప్రోటీన్లను పొందవచ్చు. దీని వల్ల కండరాలు నిర్మాణమవుతాయి. కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎంత పని చేసినా అలసట అంతగా రాదు. మైసూర్ పప్పులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. దీంతో సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణాశయం సక్రమంగా పనిచేస్తుంది.

**షుగర్ లెవల్స్ పెరగవు..**

ఈ పప్పులో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీని వల్ల ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచేలా చేస్తుంది. మైసూర్ పప్పును తినడం వల్ల అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఈ పప్పులో సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి నెమ్మదిగా జీర్ణం అవుతాయి. దీని వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరగకుండా చూడవచ్చు. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే విషయం.

**చర్మ సంరక్షణకు..**




మైసూర్ పప్పులో మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఫోలేట్, పొటాషియం, మెగ్నిషియం ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉండేలా చేస్తాయి. దీంతో గుండె సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. మైసూర్ పప్పులో ఐరన్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో శక్తి స్థాయిలు పెరిగేలా చేస్తుంది. దీంతోపాటు రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ పప్పును తింటే శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. దీని వల్ల మహిళలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారు. రక్తం తయారవుతుంది. మైసూర్ పప్పులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల చర్మం డ్యామేజ్ అవకుండా యవ్వనంగా ఉంటుంది. ఈ పప్పులో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మ కణాలను రిపేర్ చేస్తాయి. కణాలు మళ్లీ పునరుత్తేజం చెందేలా చేస్తాయి. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా, యవ్వనంగా ఉంటుంది. ఇలా మైసూర్ పప్పును తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# బోణీ కొట్టిన గుజరాత్

## 6 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్ పై విజయం

2025 డబ్ల్యూపీఎల్‌లో గుజరాత్ జెయింట్స్ బోణీ కొట్టింది. ఆదివారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. యూపీ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 18 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. గార్డ్‌నర్ (52 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. చివర్లో హర్లీన్ డియోల్ (34బి పరుగులు), డాటిన్ (33బి పరుగులు) ఆకట్టుకున్నారు. యూపీ బౌలర్లలో సోఫీ 2, గ్రేస్ హారీస్, మెక్ గ్రాత్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. స్వల్ప లక్ష్య ఛేదనలో గుజరాత్ 2 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ బెత్ మూనీ (0), హేమలత (0) పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. ఈ దశలో వాల్వార్ట్ (22 పరుగులు), గార్డ్‌నర్‌తో కలిసి భాగస్వామ్యం నిర్మించింది. మూడో వికెట్‌కు వీళ్లిద్దరూ 55 పరుగ్ను జోడించి విజయానికి పునాది వేశారు. 8.3 ఓవర్ వద్ద వాల్వార్ట్‌ను సోఫీ క్లీన్‌బౌల్డ్ చేసింది. తర్వాత 86 పరుగుల వద్ద గార్డ్‌నర్ కూడా పెవిలియన్ చేరింది. తర్వాత క్రీజులోకి వచ్చిన హర్లీన్, డాటిన్ నిలకడగా రాణించి మ్యాచ్ పూర్తి చేశారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. కెప్టెన్ దీప్తి శర్మ (39 పరుగులు) రాణించింది. ఉమా ఛెత్రి (24 పరుగులు), అలన కింగ్ (19 పరుగులు) ఫర్వాలేదనిపించారు. గుజరాత్ బౌలర్లలో ప్రియా మిశ్రా 3, అషిలీ గార్డ్‌నర్, డాటిన్ తలో 2, కేశవీ గౌతమ్ 1 వికెట్ దక్కించుకున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ విజయం

## 2 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్ పై విక్టరీ

డబ్ల్యూపీఎల్ ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై 2 వికెట్ల తేడాతో గతేడాది రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. చివరి బంతికి తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి (2 నాటౌట్) రెండు పరుగులు సాధించడంతో ఢిల్లీ.. 2 వికెట్లతో గెలుపొందింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబై ఇండియన్స్ 19.1 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌటైంది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ అజేయ అర్థ సెంచరీ (59 బంతుల్లో 80 నాటౌట్, 13 ఫోర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో అన్నాబెల్ సదర్లాండ్ కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను సరిగ్గా 20 ఓవర్లలో 8 వికెట్లకు 165 పరుగులు చేసి ఢిల్లీ పూర్తి చేసింది. విధ్వంసక ఓపెనర్ షెఫాలీ వర్మ (18 బంతుల్లో 43, 7 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచింది. హీలీ మాథ్యూస్, అమేలియా కెర్ కు రెండేసి వికెట్లు లభించాయి. నికీ ప్రసాద్ కి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. డిల్లీ తరఫున ఇదే అత్యుత్తమ ఛేదన కావడం విశేషం. ఈ మ్యాచ్ లో ముంబై తనకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఆరంభంలోనే హీలీ



డకౌట్ గా వెనుదిరిగినా, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (42)తో కలిసి బ్రంట్ ఇన్నింగ్స్ ను కుదుట పర్చింది. వీరిద్దరూ మూడో వికెట్ కు 73 పరుగులు జోడించడంతో ఒక దశలో 105/2 తో పటిష్టంగా నిలిచింది. ఢిల్లీ బౌలర్లను సమర్థంగా ఎదుర్కోన్న బ్రంట్ వేగంగా పరుగులు సాధించింది. దీంతో 36 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. మరోవైపు హర్మన్ కూడా బౌండరీలు, సిక్సర్లతో విరుచుకు పడింది. అయితే హర్మన్ వెనుదిరిగాకా, మిడిలార్డర్ విఫలం కావడంతో ముంబై అనుకున్నంత స్కోరు చేయలేక పోయింది. బౌలర్లలో శిఖా పాండేకు రెడు, అలైస్ కాప్సే, మిన్ను మణిలకు తలో వికెట్ దక్కింది. ఛేజింగ్ లో షెఫాలీ దూకుడుగా ఆడటంతో రాకెట్ వేగంతో ఢిల్లీ ఇన్నింగ్స్ దూసుకుపోయింది. పవర్ ప్లే లోపలే షెఫాలీ వీలైనంతగా డ్యామెజీ చేసింది. దీంతో 5.5 ఓవర్లలోనే 60 పరుగుల మార్కును ఢిల్లీ దాటింది. ఆ తర్వాత మిడిలార్డర్లో తలో చేయి వేయడంతో ఢిల్లీ లక్ష్యం వైపు కాస్త పడుతూ లేస్తూ వెళ్లింది. ఈ దశలో నికీ ప్రసాద్ (35) యాంకర్ రోల్ పోషిస్తూ జట్టును దాదాపుగా విజయతీరాల వరకు తీసుకెళ్లింది. అయితే చివర్లో 2 బంతుల్లో రెండు పరుగులు చేయాల్సిన దశలో ఔట్ కావడంతో ఉత్కంఠ తారా స్థాయికి చేరుకుంది. ఈ దశలో బ్యాటింగ్ కు దిగిన తెలుగమ్మాయి అరుంధతి.. సంజన బౌలింగ్ లో బంతిని గాల్లోకి లేపి, రెండు పరుగులు పూర్తి చేసింది. త్రో అందుకున్న హర్మన్ రనౌట్ చేయాలని ప్రయత్నించినా, సేఫ్ గా క్రీజులోపలికి చేరుకుంది. దీంతో ఢిల్లీ క్యాంప్ ఆనంద డోలికల్లో మునిగి పోయింది. మిగతా బౌలర్లలో షబ్నిం ఇస్మాయిల్, బ్రంట్, సంజనలకు తలో వికెట్ దక్కింది.




# ఐపీఎల్ 2025 షెడ్యూల్ విడుదల

## మార్చి 22 నుంచి 65 రోజులపాటు క్రికెట్ పండగ

క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 షెడ్యూల్ విడుదలైంది. మార్చి 22 నుంచి 65 రోజులపాటు మ్యాచులు జరగనున్నాయి. మార్చి 22న ఈడెన్ గార్డెన్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య తొలి మ్యాచ్ జరుగనుంది.

మార్చి 23న ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య చెన్నై చెపాక్ స్టేడియంలో జరుగనుంది. మార్చి 23న తొలి డబుల్ హెడర్ మ్యాచ్ జరగనుంది. గత సీజన్ ఫైనలిస్ట్‌లైన సన్‌రైజర్స్ హైదరాబాద్.. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. 2025 సీజన్ ఫైనల్ మే 25న ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. హైదరాబాద్ తమ తొలి మ్యాచ్‌ను రాజస్థాన్‌తో మార్చి23న తలపడనుంది ఆ తర్వాత మార్చి 27న లఖ్‌నవూతో, మార్చి 30న దిల్లీ క్యాపిటల్స్, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్ తో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12 పంజాబ్ కింగ్స్ తో, ఏప్రిల్ 17న ముంబయి ఇండియన్స్, 23న ముంబయి ఇండియన్స్, 25న చెన్నై సూపర్ కింగ్స్, మే 2న గుజరాత్ టైటాన్స్, 5న దిల్లీ క్యాపిటల్స్, 10న కోల్‌కతా, 13న ఆర్సీబీ, మే 18న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తో ఆడనుంది. ఐపీఎల్ 2025 పూర్తి షెడ్యూల్ ను అఫీషియల్ గా విడుదల చేసింది బీసీసీఐ. మార్చి 22 నుంచి మే 18 వరకు 70 లీగ్ మ్యాచులు జరగనున్నాయి. ప్లే ఆఫ్స్ మే 20 నుంచి మే 25 వరకు నిర్వహించనున్నారు. మార్చి 22నుంచి తెరలేవనున్న ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో.. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు కోల్ కతా వేదికగా తలపడనున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ తన ఓపెనింగ్ మ్యాచ్ ను ముంబయి ఇండియన్స్ తో మార్చి 23న ఆడనుంది. చెన్నై చిదంబరం స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. రుతురాజ్ గైక్వాడ్ ఈ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు.

### సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌ల డేట్స్

- మార్చ్ 23న రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ స్టేడియంలో
- మార్చ్ 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఉప్పల్ స్టేడియంలో
- మార్చ్ 30న ఢిల్లీ క్యాపిటల్స్‌తో వైజాగ్‌లో
- ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో కోల్‌కతాలో
- ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్స్‌తో ఉప్పల్‌లో
- ఏప్రిల్ 12న పంజాబ్ కింగ్స్‌తో ఉప్పల్‌లో
- ఏప్రిల్ 17న ముంబై ఇండియన్స్‌తో ముంబైలో..
- ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో హైదరాబాద్‌లో
- ఏప్రిల్ 25న చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నైలో
- మే 2న గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్‌లో..
- మే 5న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఉప్పల్‌లో
- మే 10న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఉప్పల్‌లో
- మే 13న ఆర్సీబీతో బెంగళూరులో
- మే 18న లక్నో సూపర్ జెయింట్స్‌తో లక్నోలో..




# ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్!!

క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించేందుకు.. ఛాంపియన్స్ ట్రోఫీ పూర్తైన రెండు వారాల్లోనే మెగా టీ20 లీగ్ ఐపీఎల్ పండగ సిద్ధంగా ఉంది. దీంతో ఈ కొత్త సీజన్ కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. మొత్తం 10 జట్లు ఈ మెగా లీగ్ లో హెూరా హెూరీగా పోటీ పడనుండగా.. ఇప్పటికే ఈ 10 జట్లలో 8 జట్ల కెప్టెన్లపై క్లారిటీ వచ్చేసింది. కేకేఆర్, దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంఛైజలు మాత్రం తమ సారథుల వివరాలను అధికారికంగా తెలుపలేదు. పైగా ఈ రెండు ఫ్రాంఛైజీలు కూడా తమ జట్లకు కెప్టెన్లగా వ్యవహరించిన శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్‌ను విడిచి పెట్టేశాయి. దీంతో తమ జట్లకు కొత్త సారథులను ఎంపిక చేయడం అనివార్యమైంది. అయితే ఇప్పుడు దిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ గురించి మరో కొత్త సమాచారం బయటకు వచ్చింది. తమ జట్టుకు కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను నియమించాలని దిల్లీ ఫ్రాంఛైజీ దాదాపుగా నిర్ణయించుకున్నట్లు సమాచారం అందింది. వాస్తవానికి వేలం పాటు అయినప్పటి నుంచి అక్షర్ పటేల్ నే కొత్త సారథిగా ఎంపిక చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పుడు అదే నిజం కానుందని దాదాపుగా స్పష్టమైంది. జట్టులో అనువజ్ఞుడైన కేఎల్ రాహుల్ ఉన్నప్పటికీ దిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అక్షర్ పటేల్ ను సారథిగా ఎంపిక చేసే విషయంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కూడా తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. "దిల్లీ కెప్టెన్సీ రేసులో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, డుప్లెసిస్ ఉన్నారు. వీరిలో అక్షర్ పటేల్‌ను రూ. 16.50 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. అంటే కెప్టెన్సీ రేసులో అక్షర్ ముందంజలో ఉన్నాడని అప్పుడే మనకు అర్థమైపోయింది. ప్రస్తుతం సూపర్ ఫామ్ లో ఉన్న అతడు.. టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడనున్నాడు. ఆట స్థితిగతులను బాగా అర్థం చేసుకుంటూ... జట్టును నడిపించగల సమర్థత అతడిలో ఉంది. కాబట్టి అతడే దిల్లీ కెప్టెన్‌గా ఎంపిక అవుతాడు" అని ఆకాశ్ చోప్రా అన్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ కు రుతురాజ్ గైక్వాడ్, ముంబయి ఇండియన్స్ కు హార్దిక్ పాండ్య, గుజరాత్ టైటాన్స్ కు శుభమన్ గిల్, సన్ రైజర్స్ హైదరాబాద్‌కు పాట్ కమిన్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కు రిషభ్ పంత్, పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్, రాజస్థాన్ రాయల్స్ కు సంజు శాంసన్ కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు.

# ముంబయి జట్టులోకి ముజీబ్ ఉర్ రెహ్మాన్

## అల్లా ఘజన్‌ఫర్ స్థానంలో ఎంపిక




రీసెంట్ గా ముంబయి ఇండియన్స్ జట్టులో 18 ఏళ్ల స్పిన్నర్ అల్లా ఘజన్‌ఫర్ గాయపడిన సంగతి తెలిసిందే. తాజాగా అతడి స్థానాన్ని కొత్త ఆటగాడితో భర్తీ చేసింది ముంబయి. ఘజన్‌ఫర్ స్థానాన్ని అఫ్గానిస్థాన్ కు చెందిన స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్ తో రీప్లేస్ చేసింది. ఈ విషయాన్ని ముంబయి ఫ్రాంచైజీ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించంది. ఘజన్‌ఫర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన ముంబయి ఇండియన్స్.. ముజీబ్ ను తమ జట్టులోకి ఆహ్వానించింది. ముజీబ్ ఉర్ రెహ్మాన్ రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్నర్. అతడు తన 17ఏళ్ల వయసులో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ముజీబ్ ఐపీఎల్ లో కోల్ కతా నైట్ రైడర్స్,సన్ రైజర్స్, పంజాబ్ కింగ్స్ తరఫున ఆడాడు. ఐపీఎల్ లో మొత్తం అతడు 19 మ్యాచులు ఆడి 19 వికెట్లు తీశాడు. 2018 సీజన్ లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన అతడిని మొదటగా పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసింది. అప్పుడు అతడు 11 మ్యాచుల్లో 11 వికెట్లు పడగొట్టాడు. గతేడాది కోల్ కతా నైట్ రైడర్స్ కు ప్రాతినిధ్యం వహించాడు. కానీ గాయం కారణంగా ఆ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అప్పుడు కేకేఆర్ లో అతడి స్థానాన్ని ఘజన్‌ఫరే రీప్లేస్ చేయడం గమనార్హం. అఫ్గానిస్థాన్ క్రికెట్ లో బంతితో ప్రభావం చూపిన యంగెస్ట్ క్రికెటర్స్ లో ముజీబ్ ఒకడు. మొత్తంగా టీ20 కెరీర్ లో 300 మ్యాచులు ఆడి 6.5 ఎకానమీతో 330 వికెట్లు తీశాడు. ఘజన్‌ఫర్ గాయం బారిన పడటం వల్ల ఐపీఎల్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా దూరమయ్యాడు. ఇప్పటివరకు కెరీర్ లో 19 టీ20లు ఆడి 13.50 యావరేజ్ తో 40 వికెట్లు పడగొట్టాడు. ఒక ఓవర్ కు అతడి ఎకానమీ రేటు 6.2. కానీ అతడు ఇంకా టీ20ల్లో అంతర్జాతీయ అరంగేట్రం చేయలేదు. అయితే అంతర్జాతీయ వన్డేల్లో మాత్రం ఎంట్రీ ఇచ్చిన అతడు 21 వికెట్లు తీశాడు.

The 2nd edition of **Hybiz TV Business Excellence Awards 2025** was a resounding success. The event was held at HICC Novotel in Hyderabad, with Shri **Duddilla Sridhar Babu,** Minister for IT, E&C, Industries & Commerce, attending as the chief guest. The awards were presented to distinguished organizations and individuals excelling in various business sectors. A total of over 60 awards were given during the ceremony.

Notable attendees included **Arikepudi Gandhi** (MLA – Serilingampally), **Dr.E.Vishnu Vardhan Reddy,IFS**.,Vice Chairman & MD of TGIIC, **Lion Dr Y Kiron** (Honorary Consul of Bulgaria & CEO – SuchirIndia Group), **Ravinder Reddy** (Marketing Director – Bharathi Cement), **Venu Vinod** (Managing Director – Cyber City Builders & Developers), **M. Raj Gopal** (Managing Director – Hybiz TV & Telugu Now), **Dr. J. Sandhya Rani** (Managing Director – Hybiz TV LLP), among others.

Minister Sridhar Babu mentioned that *"under the leadership of Chief Minister **Revanth Reddy**, the government has created an environment conducive to the growth of the business sector over the past year."* He highlighted that the state's development is being driven by young leadership. He expressed confidence that Telangana's development will doubled in 2025, and in the next four years, it will increase tenfold. He further noted that investments are flowing into Telangana, citing the 1.7 lakh crore investments secured by the state at the World Economic Forum in Davos as proof of this progress.







# RECOGNITION OF EXCELLENCE IN BUSINESS

He emphasized that industrialists and business people play a crucial role in generating income for the state. He commended Hybiz TV for encouraging and honoring such individuals with awards, calling it a commendable effort. Sridhar Babu assured that the government will always provide support for the development of the industrial sector.

As part of the awards ceremony, 11 individuals were honored with the prestigious Legend Awards. Additionally, in the CSR category, ITC's WOW was recognized as the Best CSR Initiative. The awardees expressed their joy and appreciation, commending Hybiz TV for recognizing excellence in business. They also expressed hopes for more such events to be organized in the future.





ITC'S WOW (WELL-BEING OUT OF WASTE)
BEST CSR INITIATIVE



LEGEND: SHRI SURESH RAYUDU CHITTURI, SRINIVASA FARMS | LEGEND: SHRI P V RAO, MOLD-TEK GROUP | LEGEND: SHRI RACHIT SHAH, SWASTIK SPICES | LEGEND: SHRI RAMNIRANJAN AGARWAL, CHAIRMAN,MPL GROUP (MAHALAKSHMI PROFILES LTD.) | LEGEND: SHRI GIRISH GUPTA, SAIN MEDICAMENTS | LEGEND: SHRI IRFAN SYED, SUBHAN BAKERY



DR. E VISHNU VARDHAN REDDY, IFS. VC & MD TGIIC | LEGEND: SHRI MURALI, CELKON GROUP | LEGEND: DR AJAI KUMAR AGARWAL, PROFESSIONAL - MEDIA & PR SERVICES | LEGEND: SHRI S KRISHNA MURTHY, MANGALA GOWRI | LEGEND: SHRI MADHUSUDAN, BALAJI GOLD & DIAMOND JEWELLERS | LEGEND: SHRI DEVENDRA SURANA, SURANA GROUP



MAHA CEMENT, BEST IN CORPORATE COMMUNICATIONS | BHARATHI CEMENT, BEST ADVERTISEMENT & BRANDING TEAM | SHRI AMITAVA MUKHERJEE,IRAS,(CMD-NMDC) LEADERSHIP EXCELLENCE AWARD IN BUSINESS | ALPHA HOTEL & STORES, BEST IN HOSPITALITY INDUSTRY | NIRMAL INDUSTRIES | NAV BHARATI CHEMICALS PVT. LTD.



GLUKEM BIOCARE PVT. LTD. | SHRI S N PANIGRAHI-GM,HR,NTPC LTD LEADERSHIP EXCELLENCE AWARD IN GOVT SERVICE | GEMINI EDIBLES & FATS INDIA, BUSINESS GROWTH OF THE YEAR | PAGE3 ENTERTAINMENTS, LEADERSHIP EXCELLENCE IN EVENT INDUSTRY | ROCKWELL INDUSTRIES, E-COMMERCE BUSINESS OF THE YEAR | DR. B DAYAKAR RAO (CEO-NUTRIHUB, ICAR-IIMR) LEADERSHIP EXCELLENCE AWARD IN RESEACH | SID'S FARM, DAIRY BRAND OF THE YEAR



MANEPALLY JEWELLERS, JEWELLERY BRAND OF THE YEAR | POWERTECH TRANSFORMERS, BEST TRANSFORMERS MANUFACTURER | JAYA SAREE ROLLING SERVICE CENTRE | ALUPLEX INDIA PVT. LTD. | NMDC LIMITED, BRAND OF THE YEAR | SAIN GROUP OF COMPANIES, BUSINESS EXCELLENCE AWARD IN PHAMACEUTICAL FORMULATION | NTPC, CORPORATE SOCIAL RESPONSIBILITY AWARD OF THE YEAR



SRILANKAN AIRLINES, BEST PEOPLE'S AIRLINE OF THE YEAR | STUDENT TRIBE, BEST STARTUP OF THE YEAR | PRIMARK GARMENTS, SMALL BUSINESS OF THE YEAR | PURPLEPLUM, FINANCIAL SERVICE PROVIDER | BOTANIC HEALTHCARE, BUSINESS GROWTH AWARD | REGENCY COLLEGE OF CULINARY ARTS & HOTEL MANAGEMENT, HOSPITALITY BUSINESS OF THE YEAR | VISAKHA POLYFILMS



KVR INDUSTRIES | ARUNACHALA SHIVA RICE & FOOD INDUSTRIES | SUMO BISCUITS PVT. LTD. | PRANAV ENTERPRISES | NTPC, EMPLOYEE ENGAGEMENT & WORKPLACE CULTURE | NMDC LIMITED, COMPANY OF THE YEAR | SOCIAL PRACHAR, TRAINING AND DEVELOPMENT COMPANY



DR AKHIL'S HEALTH SCIENCES, HEALTH & WELLNESS BUSINESS | VISHAL PERIPHERALS, RETAILER OF THE YEAR | KAVYA REDDY (SAKYA), YOUNG EMERGING ENTREPRENEUR | BAKERS HARVEST, FOOD AND BEVERAGE BUSINESS | LUSH CHAIR, FURNITURE MANUFACTURER | POOJA JAINN, WOMAN-OWNED BUSINESS | LOKESH ARUKULA, BEST IN DIGITAL MARKETING BUSINESS & TRAINING



Media Partners

TV5 News | The Siasat Daily www.siasat.com | MAHAA NEWS | మన తెలంగాణ | डेली हिन्दी मिलाप DAILY HINDI MILAP | THE SOUTH INDIA TIMES | CityLight E-NEWS & MAGAZINE | Telugu NOW | 92.7 BIG FM | విజయక్రాంతి | METRO INDIA

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756